రచ్చరచ్చేనా ?

- మేయర్‌పై గుర్రుగా విపక్ష కార్పొరేటర్లు
- నేడు బల్దియా సర్వసభ్య సమావేశం

వరంగల్, సెప్టెంబర్ 23 : బల్దియా సర్వసభ్య సమావేశం రచ్చరచ్చగా సాగనుందా? ఆ దిశలో విపక్ష కార్పొరేటర్లు సిద్ధమవుతున్నారు. స్వపక్షం నుంచి విపక్షంలోకి మారిన మేయర్‌పై బీఆర్ఎస్ కార్పొరేటర్లు గుర్రుగా ఉన్నారు. నిధుల కేటాయింపులు, అభివృద్ధి పనుల మంజూరుపై బీఆర్ఎస్ కార్పొరేటర్లపై మేయర్ చూపుతున్న వివక్షపై కౌన్సిల్ సమావేశంలో నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నారు. మంగళవారం మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన గ్రేటర్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం జరుగనుంది. సమావేశంలో డివిజన్ సమస్యలను లేవనెత్తాలని, మేయర్ వివక్షను ఎండగట్టాలన్న దృఢ సంకల్పంతో చాల మంది కార్పొరేటర్లు ఉన్నారు. విపక్షంతో పాటు స్వపక్షంలోని కొంతమంది కార్పొరేటర్లు సైతం మేయర్‌పై అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. సమావేశం ఎజెండాలో అభివృద్ధిపై ఊసే లేదు. కేవలం బిల్లుల చెల్లింపులకు సంబంధించిన అంశాలే ఉన్నాయి. కాంట్రాక్టర్లకు బిల్లులతో పాటు ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల అంశాలు మాత్రమే ఉన్నాయి. దీంతో అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలు లేకుండా సమావేశం నిర్వహించడం ఎందుకని కార్పొరేటర్లు పెదవి విరుస్తున్నారు. వీరితో పాటు పారిశుధ్య కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్ సమావేశం జరిగే రోజు నిరసన తెలిపేందుకు సిద్ధమవుతున్నారు. హాజరు పాయింట్ల వద్ద మొదలయ్యే నిరసన కౌన్సిల్ సమావేశం జరిగే సమయంలో సైతం నిర్వహించేలా కార్మిక సంఘాల వ్యూహరచన చేస్తున్నాయి.

వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి

- ఆర్డీవో, తహసీల్దార్లకు వినతిపత్రం అందజేసిన ఆర్యవైశ్యులు

నర్సంపేట/ఖానాపురం/నల్లబెల్లి,సెప్టెంబర్23: తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలని ఆర్యవైశ్యులు సోమవారం నిరసన ర్యాలీలు నిర్వహించారు. నర్సంపేటలో ఆర్డీవో, ఖానాపురం, నల్లబెల్లిలో తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రం అందజేశారు. పొట్టి శ్రీరా ములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చే నిర్ణయంపై ఆర్యవైశ్య సంఘం తీవ్రంగా ఖండించింది. ఆయా కార్యక్రమాల్లో నర్సంపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శింగిరికొండ మాధవశంకర్, నాయకులు కార్యదర్శి పబ్బ రమేశ్, కోశాధికారి తోటబాల భాస్కర్ గుప్తా, రైస్‌మిల్లర్స్ డివిజన్ అధ్యక్షుడు గంధం నరేందర్, రాంనారాయణ సంఘం ఖానాపురం మండల అధ్యక్షుడు మల్యాల పోశెట్టి, గుండా రామకృష్ణ. కృష్ణమూర్తి, నరహరి, సోమయ్య, సురేశ్, సంఘం నల్లబెల్లి మండల అధ్యక్షుడు నీలా వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా కోశాధికారి గంధె శ్రీనివాస్‌గుప్తా, మండల కార్యదర్శి గంగిశెట్టి నాగభూషణ్, కోశాధికారి మురికి మనోహర్, పట్టణ అధ్యక్షుడు మురికి రవీందర్, గంగిశెట్టి శ్రీనివాస్, నీలా శ్రీనివాస్, పుల్లూరి శివప్రసాద్, శివనాత్రి శ్రీనివాస్, దేవనాగరాజు, మురళి, కిరణ్, రాజయ్య, సతీశ్ ఉన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య చర్యలు మెరుగుపర్చాలి

నర్సంపేట రూరల్, సెప్టెంబర్23: గ్రామాల్లో పారిశుధ్య చర్యలను మెరుగుపర్చాలని డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్ సూచించారు. సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నర్సంపేట, చెన్నారావుపేట, నెక్కొండ, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం మండలాల ముఖ్య అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో శానిటేషన్, స్వచ్ఛతా హీ సేవ, తదితర కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు.

వెటర్నరీ డాక్టర్ శ్రీలక్ష్మికి సన్మానం

ఖానాపురం, సెప్టెంబర్ 23 : మండలకేంద్రంలోని పశువైద్యాలయంలో వెటర్నరీ డాక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీలక్ష్మి ఇటీవల ఆ డాక్టర్ల సంఘానికి జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన నేపథ్యంలో సోమవారం స్థానిక సిబ్బంది శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అనిల్, మజీద్, లక్ష్మీనారాయణ, నర్సింహాచారి పాల్గొన్నారు.

అనిల్‌కుమార్‌కు బెస్ట్ ప్రొఫెషనల్ అవార్డు

ఖానాపురం, సెప్టెంబర్ 23 : మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన సిరికొండ అనిల్ కుమార్ ఇంపాక్ట్ మోటివేషనల్‌లో బెస్ట్ ప్రొఫెషనల్ అవార్డును అందుకున్నారు. ఇటీవల భూపాలపల్లి జిల్లాలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో ఆయన పబ్లిక్ స్పీకర్‌గా మంచి ప్రతిభ కనబర్చడంతో అవార్డు అందుకున్నారు.

కోనాపురంలో వైద్య శిబిరం

వర్ధన్నపేట, సెప్టెంబర్ 23: మున్సిపాలిటీ పరిధిలోని 7వ డివిజన్ కోనాపురంలో సోమవారం జనవికాస ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. హనుమకొండ లక్ష్మీనర్సింహా ఆసుపత్రి వైద్యులు పేదలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. అలాగే మండలంలోని ఇల్లంద గ్రామంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డాక్టర్ కమల్‌కిషోర్ పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు.

గ్రామాల పరిశుభ్రతతోనే ఆరోగ్య రక్షణ

వర్ధన్నపేట, సెప్టెంబర్ 23: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని వర్ధన్నపేట ఎంపీడీవో శ్రీమతి వెంకటరమణ అన్నారు. మండల కేంద్రంలోని ఎంఎస్ భవనంలో జరిగిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొని మహిళా సంఘాల సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మహిళలకు పాటల పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతలకు బహుమతులు అందించారు. ఏపీఎం వేణు, ఎంఎస్ అధ్యక్షురాలు అరుణ, సీసీలు కొమురయ్య, రమేశ్ పాల్గొన్నారు.

పంట సాగులో మెళకువలు పాటించాలి

నర్సంపేట రూరల్, సెప్టెంబర్23: వరి పంట సాగులో రైతులు మెళకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఏవో కృష్ణకుమార్ అన్నారు. సోమవారం గురిజాలలో వరి పంట లను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఏఈవో అశోక్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఖానాపురం, సెప్టెంబర్ 23: బుధరావుపేట మోడ ల్ స్కూల్‌లో గంటల ప్రాతిపదికన గణితం బోధించేందుకు అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. 9వ తరగతి నుండి ఇంటర్ సెకండియర్ వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధించడానికి ఎమ్మెస్సీ గణితం, బీఎడ్ ఉన్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో 26న ఇంటర్వ్యూ, డెమోకు హాజరుకా వాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★ We are Hiring **PHARMACIST** (B.Pharmacy /M.Pharmacy). Fresher/ Experienced, PCI Certificate Must. Receptionist with 1Year experience (Min) Anaesthesia Technician with 2 Years experience(Min) Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: **7337222096**.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాంచు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

రోడ్లపైనే పంట ఉత్పత్తులు..
ప్రయాణికుల తిప్పలు

ఆకులతండాలో జాతీయ రహదారిపై ఆరబోసిన మక్కల రాశులు

- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- ఎన్‌హెచ్-365పై వరుస ఘటనలు
- పలువురు మృత్యువాత
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

నర్సంపేట రూరల్, సెప్టెంబర్23: ప్రధాన రహదారులపై రైతులు పంట ఉత్పత్తులు ఆరబోస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే మక్కల రాశుల వల్ల నర్సంపేట- మల్లంపల్లి ఎన్‌హెచ్-365 జాతీయ రహదారిపై పలువురు మృత్యువాత పడ్డారు. నర్సంపేట మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులపై రైతులు పంట ఉత్పత్తులను ఆరబోస్తుండడంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. ద్విచక్రవాహనాలతో పాటు, ఆటోలు, జీపులు, ఇతర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ రోడ్ల గుండా వెళ్లాలంటే ప్రయాణికులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తున్నది. ఎక్కువ గ్రామాల్లో సింగిల్ రోడ్లు ఉండడంతో ఆ దారంతా రైతులు తమ పంట ఉత్పత్తులను పోయడంతో వాహన చోదకుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. ఆర్‌అండ్‌బీ శాఖాధికారులు, రెవెన్యూ, పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్లపై ఆరబోసిన రైతులతో వాహన చోదకులు వాగ్వాదానికి, ఘర్షణకు దిగిన సందర్భాలు అనేకం ఉన్నాయి.

వరుస ఘటనలతో ప్రయాణికుల ఆందోళన

నర్సంపేట-మల్లంపల్లి జాతీయ రహదారిపై వరుస ఘటనలు జరుగుతుండడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. గతంలో భాంజిపేట, ఒల్లెనర్సయ్యపల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు యువకులు ఇటు కాలపల్లి గ్రామ శివారులోని మక్కల కుప్పలను తప్పించే క్రమంలో కారు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఆకులతండాలో ఎన్‌హెచ్ ప్రధాన రహదారిలో గొర్ల మందలపై లారీ దూసుకెళ్లగా నాలుగు గొర్లు మృతి చెందాయి. మక్కలను స్థానిక మార్కెట్‌లోకి తరలిస్తే ఇలాంటి ప్రమాదాలు జరిగేవి కావని ప్రయాణికులు పేర్కొంటున్నారు. వెంటనే పోలీస్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి మక్కల కుప్పలు రోడ్లపై ఏర్పాటు చేయ కుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న మంత్రి కొండా సురేఖ

అక్టోబర్ 2 నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డులు

- మంత్రి కొండా సురేఖ వెల్లడి

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 23: అక్టోబర్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారందరికీ ఫ్యామిలీ డిజిటల్ కార్డులను పంపిణీ చేయనున్నామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్ ఎల్‌బీ నగర్‌లోని క్రిస్టల్ గార్డెన్‌లో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల వల్ల ప్రజలకు ఎన్నో సదుపాయాలు ఉంటాయన్నారు. రేషన్‌కార్డు, పెన్షన్, గ్యాస్‌తో పాటు ఇతర వివరాలు పొందుపరచి ఉంటాయని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే అమలవుతాయని పేర్కొన్నారు. అధికారులు, నాయకుల చుట్టూ తిరుగకుండానే ఆటోమెటిక్‌గా ఆన్‌లైన్‌లో మార్చుతారని వివరించారు. అలాగే వైద్య సేవలకు సంబంధించిన కార్డులో కూడా అన్ని వివరాలు నమోదు చేసి ఉంటాయని, ఎక్కడైనా వైద్య చికిత్స చేయించుకుంటే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని దవాఖానల్లో వ్యాధిగ్రస్తుల నంబర్ కొట్టగానే అన్ని వివరాలు తెలుస్తాయని, దీని వల్ల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిపోర్టులు తీసుకరాకుండానే తెలుసుకునే అవకాశం ఉంటుందని ఆమె వివరించారు. ఈ సందర్భంగా వరంగల్, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన 454 మంది లబ్ధిదారులకు రూ.3, 97,96,308ల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్, ఖిలా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, పలు డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

బాలుడి అప్పగింత

కరీమాబాద్, సెప్టెంబర్ 23: ఇంటి నుంచి పారిపోయిన బాలుడిని పోలీసులు పట్టుకుని కుటుంబసభ్యులకు అప్పగించారు. నగరంలోని బొల్లికుంటకు బోలు చంద్రశేఖర్(12) సోమవారం తండ్రి మందలించాడని వెళ్లిపోయాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు మామునూరు పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి ఖిలావరంగల్ సమీపంలో ఉన్నట్లుగా గుర్తించి బాలుడిని వెతికి పట్టుకుని అప్పగించారు.

కరపత్రాల ఆవిష్కరణ

ఖిలావరంగల్, సెప్టెంబర్ 23: శివనగర్‌లో పద్మశాలి ప్రతిభా పురస్కా రాల ఆహ్వాన పత్రికలను సోమవారం ఆవిష్కరించారు. పోపా ఆధ్వ ర్యం లో వచ్చే నెల 14న విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తామని పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో పోపా జిల్లా అధ్యక్షుడు గుండు కామేశ్వర్, ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, గోషికొండ సుధాకర్, రాజగోవింద్ అశోక్, సుభా ష్, పెద్దన్న, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

వర్ధన్నపేట, సెప్టెంబర్ 23: ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండా లని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ వరంగల్ జిల్లా మేనేజర్ శాంత కుమార్ సూచించారు. మంల కేంద్రలోని రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో సోమవారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్‌పై సమాచారం కావాలంటే 1097 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ప్రవళిక, రాజ్‌కు మార్, సరోజన, యాకయ్య, ప్రసాద్, వెంకన్న, వీరన్న పాల్గొన్నారు.

బతుకమ్మ, దసరా ఉత్సవాలను జయప్రదం చేద్దాం

కరీమాబాద్, సెప్టెంబర్ 23: ఉర్సు రంగలీల మైదానంలో జరుగనున్న సద్దుల బతుక మ్మ, దసరా ఉత్సవాలను కలసికట్టుగా విజయవంతం చేద్దామని దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్‌బాబు సూచించారు. సోమవారం కరీమాబాద్‌లోని నేతాజీ ఆదర్శ సంఘంలో ఉర్సు రంగలీల మైదానం దసరా ఉత్సవ సమితి సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులను కలవాలని తీర్మానం చేశారు. ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్నగౌడ్, సహాయ కోశాధికారి వెలిదె శివమూర్తి, ట్రస్ట్ అధ్యక్షుడు వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, నాగపురి రంజిత్, పొగాకు సందీప్, సహాయ కార్యదర్శులు సుంకరి సంజీవ్, పూదరి అజయ్, బొల్లం రాజు, కార్యదర్శులు నాగపురి మహేశ్, కత్తెరశాల వేణుగోపాల్, వడ్నాల శ్రీను, నరిగె శ్రీను, సభ్యులు బిట్ల క్రాంతి, గట్టు రమేశ్, బత్తిని రవిచందర్, నాగపూరి నాగరాజు, అక్తర్, పూజారి విజయ్, పార్వతీకృష్ణంరాజు, బైరి వంశీ, మీరిపెల్లి వినయ్, మోడెం రాజశేఖర్, బైరగోని మనోహర్, శ్రీరాముల చరణ్, ఎలగందుల కృష్ణమూర్తి, గట్టు బాలసాయి, జయమహేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు సంజయ్‌బాబు

పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శికి సన్మానం

నర్సంపేట,సెప్టెంబర్23: నర్సంపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ టీఎస్ నర్సంపేట మండల శాఖ ప్రధాన కార్యదర్శి శీలం మల్లయ్యను ఉపాధ్యాయులు సన్మానించారు. హెచ్ఎం పోడం కాంతారావు, ఉపాధ్యాయులు అరుణకుమారి, రాజేశ్, శౌరీఅసంతీనా పాల్గొన్నారు.

ఉత్తమ గురువులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

పల్లె దవాఖానలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపే/నెక్కొండ, సెప్టెంబర్ 23: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పల్లె దవాఖా నలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కోనాపు రం, పాపయ్యపేట గ్రామాల్లో పల్లె దవాఖానలను ప్రారంభించి అమీనాబాద్ మాడల్ పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన హాస్పిటల్ రికార్డులను పరిశీలించారు. వైద్యాధికారులతో చర్చించి దవాఖానలకు కావల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా చెన్నారావుపేట, నెక్కొండ మండలాల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్, ఎంపీడీవో శ్రీవాణి, డాక్టర్ సరోజ, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్, నాయకులు పాలాయి శ్రీనివాస్, మొగిలి వెంకట్‌రెడ్డి, మంద యాకయ్య, భూక్యా గోపాల్, వీరారెడ్డి, సంపత్ రెడ్డి, సిద్దన రమేశ్, బండి హరీశ్ తహసీల్దార్ రాజ్‌కుమార్, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, నాయకులు రాచకొండ రఘు, మాదాటి శ్రీనివాస్, కొమ్మా రెడ్డి సుధాకర్‌రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, షేక్ షబ్బీర్, రావుల మైపాల్‌రెడ్డి, బోడ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానం

కరీమాబాద్: వడుప్సా జిల్లా అధ్యక్షుడు నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఉర్సు గుట్ట సమీపంలో ప్రైవేట్ టీచర్లకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గురువుల సేవలు మరువలేనివన్నారు. గురువులకు ఉత్త మ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వడం సంతోషకరమన్నారు. ట్రస్మా నాయకులు, ప్రైవేట్ టీచర్లు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ప్రజా సంఘాల ధర్నా

ఖిలావరంగల్, సెప్టెంబర్ 23: సమస్యలు పరిష్కరించాలంటూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. దేశంలో దళితులపై అత్యాచారాలకు పాల్పడుతున్న నిందితులకు కఠిన చర్యలు తీసుకునే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యే కమైన చట్టాలు చేయాలని డీపీహెచ్ జిల్లా అధ్యక్షుడు సంగి ఎలేందర్, ప్రధాన కార్యదర్శి జన్ను రవి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరుపెట్టాలని ప్రభుత్వం తీసు కున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వ ర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మహాసభ అధ్యక్షుడు శ్రీనివాస్, అశోక్‌కుమార్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించదన్ని టాక్స్ ఆధ్వర్యంలో ధర్నా చేసి కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఖిలావరంగల్ మండలం సర్వే నెం.270లోని కేసీఆర్ కాలనీకి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ గౌస్‌ఖాన్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. 2015 నుంచి వినతి పత్రాలు ఇస్తున్నా తహసీల్దార్ పక్కదారి పట్టిస్తున్నాడని, అతడిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం కోరారు. ప్రభుత్వ స్థలం గుర్తించి గురుకులాలకు స్వంత భవనాలు ఏర్పాటు చేయాలని ఏబీఎస్ఎఫ్, స్వేరోస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, శనిగరపు రాజేందర్ వినతి పత్రం సమర్పించారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న డీహెచ్‌పీఎస్ నాయకులు

గంజాయి తరలిస్తున్న నిందితుల అరెస్ట్

వర్ధన్నపేట సెప్టెంబర్23: విశాఖపట్టణం నుంచి ఢిల్లీకి గంజాయిని తరలిస్తున్న ముఠాను వర్ధన్నపేట పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ఎస్సై ప్రవీణ్‌కుమార్ నిందితుల అరెస్ట్ చూపించి వివరాలు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై రాజు సిబ్బందితో కలిసి వర్ధన్నపేట బస్టాండ్‌లో తనిఖీ చేయగా ఇద్దరు యువతులు, ఇద్దరు వ్యక్తులు నాలుగు బ్యాగులతో అనుమానంగా కనిపించారు. వారిని తనిఖీ చేయగా బ్యాగుల్లో 27 కిలోల 410 గ్రాముల గంజాయి ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. దీని విలువ సుమారు రూ.6,85,410ల విలువ ఉన్నట్లు వారు తెలిపారు. కాగా నిందితులు బీహార్ రాష్ట్రానికి చెందిన వివేక్‌కుమార్ మిశ్రా(29), ధర్మేందర్ మలాకర్(38), బాబిదేవి (41), ద్రౌపదిదేవి(48)లుగా గుర్తించినట్లు తెలిపారు. కాగా నిందితులు వర్ధన్నపేట, జఫర్‌గడ్ మీదుగా హైదరాబాద్‌కు వెల్లేలా ప్రణాళిక తయారు చేసుకొని బస్సులో వర్ధన్నపేటకు వచ్చినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

పోలీసులు పట్టుకున్న గంజాయి

మూడో రోజు ఘనంగా ఉత్కర్ష - 24

వరంగల్ చౌరస్తా, సెప్టెంబర్23: కాకతీయ మెడికల్ కళాశాల వార్షిక వేడుకలైన ఉత్కర్ష-24లో మూడవ రోజైన సోమవారం ఇంపల్స్ కార్యక్రమంతోపాటుగా చిత్రలహరి పేరుతో షార్ట్ ఫిలింస్ ఫెస్టివల్ నిర్వహించారు. ఇంపల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రన్నింగ్, సైక్లింగ్, జంపింగ్, క్లైంబింగ్‌లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. క్రికెట్‌లో పోస్టుగ్రాడ్యుయేట్స్ టీం విజేతగా నిలిచింది. సామాజిక అవగాహన కల్పించే అంశాలతో నిర్వహించిన షార్ట్‌ఫిలిం ఫెస్టివల్‌లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం ప్రారంభమైన చిత్రలహరి షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 2008 బ్యాచ్‌కు చెందిన డాక్టర్ భరత్, డాక్టర్ మౌనిక దంపతుల కూతురు బేబి ఉత్కర్ష హాజరయ్యింది. తమకు జీవితాన్ని నేర్పిన కాలేజీకి గుర్తుగా తమ కూతురికి కళాశాల వార్షిక వేడుకలను నిర్వహించే ఉత్కర్ష పేరును పెట్టుకున్నామని తెలిపారు. మంగళవారం వైద్యవిద్యార్థులు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంతో పాటుగా రాత్రి మ్యూజికల్‌బ్యాండ్ ప్రదర్శనతోపాటుగా ఫుడ్ స్టాల్స్‌తో కార్నివాల్ నైట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇంపల్స్ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య విద్యార్థులు

ప్రజావాణికి భారీగా దరఖాస్తులు

అర్జీలను స్వీకరించిన కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, సెప్టెంబర్ 23: వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణికి 149 దరఖాస్తులు రాగా ఇందులో 66 రెవెన్యూ శాఖకు సంబంధించినవని కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గీసుగొండ మండలం ఊకల్ గ్రామం స్టేట్ అవార్డుకు ఎంపికవడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన అధికారులను అభినందిం చారు. జిల్లాలోని ప్రతి గ్రామం క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని, ప్లాస్టిక్ నిర్మూలన జిల్లాగా మార్చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ఏర్పాటు చేసిన బాక్స్‌కు ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని సరిచేస్తూ ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. పిల్లల కోరిక మేరకు హాస్టళ్లల్లో గ్రంథాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అవసరాన్ని బట్టి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వరంగల్ ఇన్‌చార్జి ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రాంరెడ్డి పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ సత్య శారద

కార్మిక చట్టాలను రక్షించుకుందాం

కరీమాబాద్, సెప్టెంబర్ 23: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యత